# My Sweet 'టోపీ తాతయ్య '

కవితా గండూరి

మనం నేర్చుకునే తొలి పలుకుల్లో 'తాత ' తప్పకుండా ఉంటుంది. 'తాత ' అనే అక్షరాలు తేలికగా వస్తాయి....నేను 'తాత ' అని మొదటి సారిగా ఎప్పుడు అన్నానో తెలియదు కానీ, మా 'టోపీ తాతయ్య ' ను మాత్రం ఎప్పటికీ తలుస్తూనే వుంటాను. ఆయన చూడటానికి ఎలా ఉంటారో తప్పకుండా చెప్పవల్సిందే.....

నేను మాట్లాడేది 1920's లో పుట్టిన మా తాతయ్య గురించి....తాతయ్య అనగానే, పంచా ,లాల్చీ, కండువ వేసుకుంటారనుకుంటే పొరపడ్డట్టేనండోయ్! ఇలాంటి తాతయ్య ఉంటారో లేదో తెలియదు కానీ, నేను చెప్పే మా 'టోపీ తాతయ్య ' మాత్రం నాకు ఎంతో ఎంతో 'special'

At the age of 75 , మా 'టోపీ తాతయ్య ' ఇలా ఉండేవాడు... 5'9" height, లావుగా, చేతిలో stick, తల మీద English Man 'HAT', full hands shirt ఎప్పుడూ ప్యాంట్ లో టక్ చేసుకుని 'Smart and Dynamic' గా ఉండేవాడు మా తాతయ్య...ఎప్పుడూ 'HAT' పెట్టుకునేవాడు కాబట్టి పిల్లలందరికీ 'టోపీ తాతయ్య ' అయిపోయాడు...తాతయ్య మాతో కలిసి ఉండకపోయినా, అప్పుడప్పుడు వచ్చి మాతో వుండేవాడు...తాతయ్య రాక కోసం నేను ఎప్పుడూ ఎదురు చూస్తూ ఉండేదానిని......... ఆయన దినచర్య మర్చిపోలేనిది... నిద్రలేచాక ఆయన 'bathroom' లోకి వెళ్ళేవాడు...వెనకాలే కూడా కూడా నేనూ (నా వయసప్పుడు పదేళ్ళు) వెళ్ళేదాన్ని..తన నోట్లోనించి 'కట్టుడు పళ్ళ ' set తీసి దానిని తోముతుంటే పక్కనే కూచుని నేను ఎంతో interesting" గా observe చేసేదానిని. తాతయ్యా! నాకు కూడా ఇలాంటి set కొనిస్తావా? అంటే.. నవ్వుతూ 'నీకెందుకమ్మా ఈ పళ్ళు...నీకు



చక్కటి మిల మిల మెరిసే పళ్ళు వున్నాయికదా...

నాకంటే అన్నీ ఊడిపోయాయి...అందుకని తప్పదు"... అనేవాడు... నాకు మాత్రం మనసులో ఎప్పుడూ అలాంటి set కొనుక్కోవాలని వుండేది......... అప్పట్లో!

అప్పట్లో మాకు ఇంట్లో ఒక్కటే bathroom cum toilet ఉండేది... అమ్మ coffee కలిపిచ్చాక, తాతయ్య నన్ను,అమ్మను మా స్నానాలు, మిగతా పనులు అయ్యాయా అని కనుక్కుని, తను toilet కి వెళ్ళేవాడు. కూడా ఒక చిన్న రేకు డబ్బాలో "ముక్కు పొడి" పట్టుకెళ్ళేవాడు.... ఈ లోగా నాకు మధ్యలో 'అర్జెంటు ' గా వచ్చేది...అమ్మ దగ్గిర గొడవపెడితే , అమ్మ తలుపు దగ్గరికి వెళ్ళి, "నాన్న! చిట్టిదానికి

'అర్జెంట ' ట కొంచం తొందరగా వస్తావా అనడిగితే, 'ఇదిగో వస్తున్నానమ్మా' అనేవాడు పాపం! మా 'టోపీ తాతయ్య '.

స్నానం చేసాక బోలెడంత 'పౌడరు ' రాసుకుని fresh గా, inshirt చెసుకుని ready అయిన మా తాతయ్య ఎంతోతమాషాగా 'englishman' style లో, డాబుగా, దర్జాగా, హుందాగా ఉండేవాడు...

చిన్నపిల్లనని అమ్మ నాకు పెందరాళ్ళే అన్నం పెట్టేసేది...తాతయ్య భోజనానికి కూర్చున్నప్పుడు, ఆయన పక్కనే చేరేదాన్ని... ముందుగా కంచంలో ఆవకాయో, లేక గోంగూరో ఇంత నూనె వేసుకుని 'ఎర్రగా ' అన్నం కలిపేవాడు. నా భోజనం అయిపోయినా,అది చూస్తే నాకు నోరూరేది... తాతయ్య పెద్ద 'లడ్డు ' చేసి నా చేతిలో పెట్టేవాడు. ఆ రుచి తల్చుకుంటే నాకిప్పటికీ నోట్లో నీళ్ళు వస్తాయి! బంగాళదుంపల ఉల్లిఖారం కూరంటే తాతయ్యకి భలే ఇష్టం. అమ్మ చెప్తూ ఉంటుంది.....వాళ్ళ చిన్నప్పుడు అమ్మమ్మ పిల్లల్ని తీసుకుని బజారెళ్తే,అంతా అలసిపోయి వస్తారని, తాతయ్య ఇంట్లోబంగాళదుంపల ఉల్లిఖారం కూర బాగా నూనె పోసి ఎర్రగా 'కరా కరా' వేయించి ఉంచేవాడట! ఆ ఘుమఘుమలు వీధిలోకి వచ్చేవట!

అమ్మ నన్ను మందలిస్తే అస్సలు ఊరుకునే వాడు కాదు తాతయ్య! నాకు స్కూల్ లో 'fancy dress,essay writing,dance competetions' లో ప్రైజులు వస్తే, తాతయ్య కనపడ్డ వాళ్ళందిరికీ ఎంతో గొప్పగా చెప్పేవాడు. తన మనవళ్ళు, మనవరాళ్ళు highly talented అని ఎంతో గర్వంగా మురిసిపోయేవాడు... మా 'టోపీ తాతయ్య '

అమ్మమ్మను నేను అసలు చూడనేలేదు! తాతయ్య వెళ్ళిపోయే రోజు ముందువరకు ఉద్యోగం చేసేవాడు ఓపికున్నంత కాలం వరకు ఎవ్వరిమీదా ఆధార పడటం ఇష్టం లేని మనస్తత్వం ఆయనది! ఒక వంట మనిషిని పెట్టుకుని manage చేసుకునేవాడు. వంటమనిషి చేత పిల్లలకిష్టమని మణుగు బూరెలు,గవ్వలు చేయించి పెద్ద స్టీలు డబ్బాలలో తెచ్చి ఇచ్చేవాడు...

తాతయ్య వెళ్ళి పోయి పదిహేను సంవత్సరాల యివుంటుందేమో! అనురాగం, ఆప్యాయంతో నిండి పోయిన మా 'sweet 'టోపీ తాతయ్య ' ను ఎలా మరిచి పోగలను...? ఎన్ని సంవత్సరాలయినా.......!